తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

సోమవారం, డిసెంబర్ 29, 2025 | సంపుటి-2 సంచిక-15 పేజీలు-09

The Largest Readers Local Digital Daily




3

## కాంగ్రెస్ పాలనలో బీసీలకు అన్యాయం

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

## బీఆర్ఎస్‌లోకి ప్రారంభమైన వలసలు

- బీజేపీ, కాంగ్రెస్ విధానాలు నచ్చకనే ఈ చేరికలు
- గజ్వేల్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి

2







# భగ్గుమన్న కాంగ్రెస్

- మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పులై ర్యాలీలు, నిరసనలు
- మహాత్మాగాంధీ పేరు కనుమరుగు చేసే కుట్ర
- మోదీ సర్కార్ నిర్ణయం మార్చుకోవాలని డిమాండ్
- రోడ్లపైకి కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులు
- నిరసన గళం కేంద్రం దృష్టికి తీసుకెళ్లే యత్నం
- ముందుముందు మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిక

లోపలి పేజీల్లో

మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరు గార్చే విధంగా కేంద్ర వ్యవహరిస్తుందని.. పథకం పేరు మార్పును వెంటనే ఉపసంహ రించుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగారు.. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మహాత్మాగాంధీ పేరు కనుమరుగు చేసేలా కేంద్ర కుట్ర పన్నుతుందన్నారు. మోదీ సర్కార్ నిర్ణయం మార్చుకోవాలని డిమాడ్ చేశారు. మా నిరసనలు ఢిల్లీ కోటలు బద్దలు కొట్టేలా వినిపిస్తామని.. కేంద్రం మెడలు వంచైనా పథకం పేరు మార్చకుండా పోరాటాలు సాగిస్తామన్నారు. ముందునుమందు మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పేద ప్రజలకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో 2005లో కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి ప్రధాని డా.మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని మహాత్మా గాంధీ పేరుతో ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 90శాతం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు సమకూర్చడం ద్వారా లక్షలాది పేద కుటుంబాలకు ఉపాధి లభించిందని ఎంతోమంది ఆకలి చావుల నుండి రక్షించబడడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు సైతం అభివృద్ధి చెందుతుందన్నారు. అయితే పేద ప్రజల ఉపాధిని ఓరువలేక బిజెపి ప్రభుత్వం ఈ పథకాన్ని బలహీనపరిచి కొత్త పేరుతో ప్రవేశపెట్టడం ద్వారా పేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని మండిపడ్డారు.

-ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్:

## బచ్చురాజ్ పల్లికి.. బస్సు సౌకర్యం కల్పించాలి

- గ్రామ సమస్యలపై ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లిన బీజేపీ నాయకులు
- సానుకూలంగా స్పందించిన ఎంపీ..
- సత్వరమే పరిష్కరిస్తామని హామీ

2



## తూప్రాన్ ప్రజలకు గుడ్ న్యూస్



- ప్రజావాణి దరఖాస్తులు ఇక ఈజీగా
- మెదక్ కలెక్టర్ ఆఫీసుకు వెళ్లాల్సిన వసరం లేదు
- తూప్రాన్ ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ లోనే ప్రజావాణి
- ఆర్ డి ఓ జయచంద్రా రెడ్డి

2

## ఎట్టకేలకు సిగాచి సీఈవో అరెస్ట్

- 2025 జూన్ 30 న రియాక్టర్ పేలుడు
- ఘటనలో 54 మంది కార్మికులు మృతి
- 8 మంది ఆచూకీ గల్లంతు
- ఆరు నెలల తర్వాత కంపెనీ సీఈఓ అమిత్ రాజ్ సిన్హా అరెస్ట్, రిమాండ్
- ప్రమాదానికి యాజమాన్యం బాధ్యత వహించాలని కేసు నమోదు




పటాన్ చెరు మండలం పాశ మైలారం పారిశ్రామిక వాడ లో 2025 జూన్ 30 న రియాక్టర్ పేలుడు, అగ్ని ప్రమాదంగా జరిగింది. ఈ ఘటనలో 54 మంది కార్మికులు మృతి చెందగా, 8 మంది ఆచూకీ ఇంకా ఇప్పటి వరకు తెలియ లేదు. భారీ పేలుడు మరియు అగ్ని సంఘటన వల్ల పరిసరాల్లో భయాందోళన వ్యాపించింది. దాదాపు ఆరు నెలల తర్వాత కంపెనీ సీ ఈ ఓ ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. కంపెనీ నేపథ్యం సిగాచి ఇండస్ట్రీస్ ఫార్మా రసాయనాలు, ముఖ్యంగా మైక్రోక్రిస్టలైన్ సెల్యులోజ్ (ఎం సి సీ) ఉత్పత్తి చేసే అంతర్జాతీయ కంపెనీ 1990 వ సంవత్సరంలో పటాన్ చెరు మండలం పాశమైలారంలో ఏర్పడిన ఈ యూనిట్ జీ ఎం పీ, ఐ ఎస్ ఓ, వంటి ప్రమాణాలను పాటించినప్పటికీ, భద్రతా లోపాలు వెలుగులోకి వచ్చాయి. నిన్న శనివారం నాడు సిగాచి సీఈఓ అమిత్ రాజ్ సిన్హాను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రమాదానికి యాజమాన్యం బాధ్యత వహించాలని కేసు నమోదైంది.

-(పటాన్ చెరు, సిరి న్యూస్)

# బీఆర్ఎస్ లోకి ప్రారంభమైన వలసలు

- బీజేపీ, కాంగ్రెస్ విధానాలు నచ్చకనే ఈ చేరికలు
- గజ్వేల్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి



**మనోహరాబాద్, డిసెంబర్ 28. సిరి న్యూస్ :** ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలోకి వలసలు మొదలయ్యాయి. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాల పనితీరును, వాటి విధానాలు నచ్చకపోవడంతోనే ఆ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారని గజ్వేల్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. మనోహరాబాద్ మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పురం మహేష్ ముదిరాజ్, ముప్పిరెడ్డిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్, ప్రస్తుత వార్డు సభ్యులు సత్యనారాయణ ముదిరాజ్ లు గత ఏడాదిన్నర క్రితం టిఆర్ఎస్ పార్టీని విడిచి బిజెపి పార్టీలో చేరారు. శనివారం రాత్రి వారు వంటేరు ప్రతాపరెడ్డి సమక్షంలో తిరిగి టిఆర్ఎస్ గూటికి చేరుకున్నారు. ఈ తరుణంలోనే ఆదివారం మండలంలోని చెట్ల గౌరారం, లింగారెడ్డిపేట గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో దాదాపు 50 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి గులాబి కండువాలు వేసి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు వంటేరు ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గత పది ఏళ్ల పాలన సీఎం కేసీఆర్ నేతంలో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధితో పాటు అర్హులైన వారందరికీ సంక్షేమ పథకా లు ఇచ్చి ఆదుకున్నారని గుర్తు చేశారు. గడిచిన రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి గ్రామాల అభివృద్ధి నిర్వీర్యం చేస్తూ ప్రజలను మోసం చేశారని ఆయన తెలిపారు. మరో మూడేళ్లలో కేసీఆర్ నేతృత్వంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని నమ్మకంతోనే పార్టీలో చేరుతున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇమాంపురం శేఖర్ గౌడ్, పాలాట సర్పంచ్ సాయి గౌడ్ , సీనియర్ నాయకులు పురం మహేష్ ముదిరాజ్, పూల అర్జున్, బిక్షపతి ముదిరాజ్, పొట్టేళ్ వెంకటేష్ గౌడ్ , కుమార్ గౌడ్, నాగభూషణం ముదిరాజ్, పరుశురాం గౌడ్, కృష్ణ గౌడ్ , సాయి, లక్ష్మణ్ అన్నారు.



# బచ్చురాజ్ పల్లికి.. బస్సు సౌకర్యం కల్పించాలి

- గ్రామ సమస్యలపై ఎంపీ దృష్టికి తీసుకెళ్లిన బీజేపీ నాయకులు
- సానుకూలంగా స్పందించిన ఎంపీ
- సత్వరమే పరిష్కరిస్తామని హామీ



**నిజాంపేట, డిసెంబరు 28 (సిరి న్యూస్):** పల్లెలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, గ్రామ సొసైటీని నార్లాపూర్ లో కలపవద్దని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు దృష్టికి తీసుకువెళ్లిన జిల్లా బిజెపి నాయకులు శ్రీనివాస్. మండల పరిధిలోని బచ్చరాజ్ పల్లి గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలైన ఎస్సీ కమ్యూనిటీ హాల్, డ్రైనేజీ, గ్రామ రోడ్డు, వివిధ సమస్యలపై ఆదివారం రోజున మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్వగృహంలో కలిసి వివరించారు. అనంతరం సానుకూలంగా స్పందించిన ఎంపీ సత్వరమే అన్ని పనులు పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీచేస్తామని ఈ విధంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చూడాలి

**సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తుంకుంట ఆంక్ష రెడ్డి**



**గజ్వేల్ డిసెంబర్ 28(సిరి న్యూస్)** కొండపాక మండల కేంద్రంలో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు బైరు ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా గెలిచిన కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల సర్పంచు, ఉప సర్పంచు, వార్డ్ మెంబర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మండల గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు

# తూప్రాన్ ప్రజలకు గుడ్ న్యూస్

- ప్రజావాణి దరఖాస్తులు ఇక ఈజీగా
- మెదక్ కలెక్టర్ ఆఫీసుకు వెళ్లాల్సిన వసరం లేదు
- తూప్రాన్ ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ లోనే ప్రజావాణి
- ఆర్ డి ఓ జయచంద్రా రెడ్డి



**తూప్రాన్ డిసెంబర్ 28 సిరి న్యూస్** తూప్రాన్ డివిజన్ పరిధిలోని ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేదుకు ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు తూప్రాన్ ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని తూప్రాన్ ఆర్ డి ఓ జయ చంద్రారెడ్డి తెలిపారుఈ కార్యక్రమంలో తూప్రాన్ డివిజన్ పరిధిలోని అన్ని డివిజన్ స్థాయి అధికారులు మరియు తూప్రాన్ మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ ఎంపిడీఓ మరియు అన్ని శాఖల అధికారులు హాజరై ప్రజల నుండి వచ్చిన అర్జీలు ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖల ద్వారా పరిష్కార చర్యలు చేపడతారని వివరించారు అందువల్ల తూప్రాన్ డివిజన్ పరిధిలోని ప్రజలు తమ సమస్యలు అర్జీలతో ప్రతి సోమవారం నిర్వహించబడే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్ డి ఓ జయచంద్రారెడ్డి కోరారు ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ అంటే తెలియని వారు నూతనంగా నిర్మించిన ఎం ఆర్ ఓ కార్యాలయం ఆర్ డి ఓ కార్యాలయం వద్దకు రాగలరని తెలిపారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**గజ్వేల్ డిసెంబర్ 28(సిరి న్యూస్)** జగదేవపూర్ మండలం పలుగు గడ్డ గ్రామానికి చెందిన చెక్కల రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న గ్రామ యువకులు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ₹ 5000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ సర్పంచ్ నర్ర కనకయ్య ఉప సర్పంచ్ కళ్యాణి రాజ్ కుమార్, గ్రామ పెద్ద మనిషి ఇస్తారీ, ఉప పెద్ద మనిషి రామచంద్రం, గ్రామ పెద్దలు యువకులు ఇస్తారీ, ఎల్లేష్, నర్సింలు, నారాయణ, కృష్ణ, రాజు, బాల్ రాజు, కృష్ణ, రమేష్, పాండు, వార్డు సభ్యులు కృష్ణ, నర్సింలు, వెంకటేష్, పాల్గొన్నారు



# కాంగ్రెస్ పాలనలో బీసీలకు అన్యాయం

## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**హత్నూర (సిరి) డిసెంబర్ 28 (సిరిన్యూస్):** సిఎం రేవంత్ రెడ్డి రెండేళ్ల పాలనలో బిసీలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆరోపించారు. మండల కేంద్రమైన హత్నూర పెద్ద చెరువులో ఆదివారం 80వేల చేప పిల్లలను వదిలిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో బిసీలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిందన్నారు. వానాకాలం ముగిసిపోగానే వెంటనే దాదాపు అన్ని చెరువుల్లో ఒక ప్రణాళిక బద్ధంగా చేప పిల్లలను విడిచే కార్యక్రమం ఎంతో చురుకుగా చేసేవారన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తూ మత్స సంపదే జీవనాధారంగా బతుకీడుస్తున్న మత్సకారుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని ఆమె విమర్శించారు.ఆయా గ్రామాల మత్సకారులు 3నెలల క్రితమే చెరువులు, కుంటల్లో చేప పిల్లలను వదులుకోవడంతో అవి పెద్దవై ప్రస్తుతం వేస్తున్న చేప పిల్లల్ని ఆహారంగా తినే పరిస్థితి దాపురిస్తుందని వారన్నారు.



# పీజేఆర్ సేవలు చిరస్మరణీయం

- పీజేఆర్ కు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు, డిసెంబర్ 28, (సిరి న్యూస్):** కార్మిక రంగానికి, బడుగు బలహీన వర్గాలకు మాజీ మంత్రి, కార్మిక నాయకులు పి. జనార్ధన్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పిజెఆర్ 18 వ వర్ధంతి పురస్కరించుకుని.. పటాన్ చెరు డివిజన్ పరిధి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని, పీజెఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కార్మిక రంగ సంక్షేమం కోసం, వారి హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి పీజెఆర్, అని కొనియాడారు. ఆసియా లోనే అతి పెద్ద పారిశ్రామిక వాడగా పేరు పొందిన పటాన్ చెరు నియోజకవర్గం లోని కార్మికుల హక్కుల పరిరక్షణ లో పిజెఆర్ పాత్ర మరువ లేనిదని అన్నారు. నిరంతరం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం తపించిన పి జె ఆర్ ఆశయాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. అనంతరం బిఆర్టియు కిర్బీ యూనియన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, కిర్బీ కార్మిక సంఘం నాయకులు మాధవరావు, యాదగిరి, వెంకటేష్, కార్మికులు పాల్గొన్నారు.



# పీజేఆర్ కార్మికుల నాయకుడు

- నీలం మధు ముదిరాజ్
- ఆయన కార్మికుల కోసం పోరాడిన తీరు ఎప్పటికీ మరువలేనిది
- కార్మిక నాయకుడిగా కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు విశేష కృషి
- ఘనంగా స్వర్గీయ పీ జనార్ధన్ రెడ్డి గారి వర్ధంతి
- విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నీలం మధు ముదిరాజ్

**పటాన్ చెరు డిసెంబర్ 28, (సిరి న్యూస్):** కార్మిక సంఘ నాయకుడిగా కార్మికుల పక్షాన నిరంతరం పోరాడిన వ్యక్తి పీజేఆర్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం పీజేఆర్ వర్ధంతి సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపాల్ పరిధిలోని చిట్కుల్ జీటీఎన్ టెక్స్టైల్స్ ఆవరణలోనీ ఆయన విగ్రహానికి కాంగ్రెస్ శ్రేణులు, పరిశ్రమ కార్మికులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుని గా సీఎల్పీ నాయకుడిగా పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషి చేశారని అంతే కాకుండా కార్మికుల తరపున పోరాడే వ్యక్తిగా కార్మికుల గుండెల్లో నిలిచిపోయారన్నారు, ప్రతి ఒక్కరికీ అండగా ఉంటూ ప్రజాప్రతినిధిగా ఎన్నో సేవలు అందించారని ఆయన గుర్తుచేశారు. అలాంటి మహనీయుడిని మార్గదర్శకంగా తీసుకుని ముందుకు సాగాలని, ఎంతోమంది వస్తుంటారు కానీ గుర్తుండేవారు కొంత మందే అని అలాంటి వ్యక్తుల్లో పీజేఆర్ ఒకరిని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో జీటీఎన్ పరిశ్రమకు చెందిన అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నారాయణ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, అజ్జు, ముత్తంగి అశోక్, గోపాల్, గౌరీ శంకర్, అనిల్ కుమార్, కరణ్, సుంకరి యాదయ్య, జీటీఎన్ కార్మికులు, కార్మిక సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, పీజేఆర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు..





# ఉపాధి హామీ పథకం పేరు మార్పు విరమించుకోవాలి

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి

**అల్లాదుర్గం..సిరి న్యూస్( డిసెంబర్ 28)** గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో జాతిపిత మహాత్మా గాంధీ పేరును నేడు కేంద్ర ప్రభుత్వం తొలగించడం విరమించుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ నిరసన వ్యక్తం చేశారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తన జీవితాన్ని త్యాగం చేసి స్వతంత్రాన్ని సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం బిజెపి ప్రభుత్వానికి సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ ఆశయ సాధనలో భాగంగా పేద ప్రజల ఉపాధి కోసం ప్రవేశపెట్టిన ఎన్ఆర్ఇజిఎస్ పథకానికి మహాత్మా గాంధీ పేరు పెట్టి జాతిపితను కాంగ్రెస్ పార్టీ గౌరవించిందని, కానీ నేడు కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీపై అక్రోషంతో గాంధీ పేరుని తొలగించి అవమాన పరుస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా వెంటనే కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా మహత్మ గాంధీ పేరుతోనే కొనసాగించాలని, లేనియెడల దేశవ్యాప్తంగా నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఎగరవేసి కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, ప్రధాన కార్యదర్శి బాల కిషన్ ,వివిధ గ్రామాల సర్పంచులు హరికృష్ణ , శశిధర్ రెడ్డి, మాన్య నాయక్, నాయకులు మర్క రాములు, బాలాజ్, చాకలి నరసింహులు, చెన్నప్ప, చంద్రశేఖర్, , కిరణ్, శ్రీశైలం ,సిద్దూ, బేతయ్య, శ్రీనివాస్, విట్టల్, కేశా నాయక్ సాయిబాబా ,జైపాల్, ఆంజనేయులు ,నాగరాజు, మదర్, కృష్ణ, హన్మె నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గ్రామ సంకీర్తన



**అల్లాదుర్గం.. సిరి న్యూస్ ( డిసెంబర్ 28 )** పుష్య ధనుర్మాసాలను పురస్కరించుకొని ఆదివారం అల్లాదుర్గంలో నిర్వహించిన గ్రామ సంకీర్తన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఆరోగ్య, భాస్కర పేరుతో గ్రామంలోని దేవాలయాల లో మొట్ట మొదటిసారిగా గ్రామ దేవతల సందర్శనతో పాటు ఆయా దేవాలయాలలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ అర్చకులు శీలం కోట ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఊరేగింపుగా, భక్తిశ్రద్ధలతో, భజనలు, కీర్తనలతో స్థానికంగా ఉన్న ప్రముఖ దేవాలయాలు వెంకటేశ్వర స్వామి, వీరభద్ర, రేణుక ఎల్లమ్మ, కేశనాథ స్వామి, లక్ష్మీ నరసింహ స్వామి, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, హనుమాన్, శివాలయలు, పోలేరమ్మ, దుర్గమ్మ ,పోచమ్మ, కట్ట మైసమ్మ, సంగమేశ్వర దేవాలయాలు తో పాటు ఆయా దేవాలయాల్లో వందలాది మంది భక్తులు సంకీర్తన సందర్శనలో భాగంగా ఆలయాలలో కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో గ్రామ ప్రజలు ఒకేరోజు 57 దేవాలయాలను సందర్శించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంచరించుకుంది.

# ఎన్నికల్లో గెలిచిన మన్నె కులస్థులకు సన్మానం

**నార్సింగి, డిసెంబర్ 28 (సిరి న్యూస్) :** మండల పరిధి లోని శేరిపల్లి గ్రామంలో మన్నె కులానికి చెందిన జంగర్ల మురళి, శివోళ్ల లక్ష్మి తో పాటు గ్రామ సర్పంచ్ సంతోష గౌండా స్వామి యాదవ్, ఉప సర్పంచ్ విజయ్ కుమార్, వార్డు సభ్యులను మన్నె సంఘం సభ్యులు సన్మానించారు. వారు మాట్లాడుతూ మన్నె కుల సంఘం ఏర్పడి సంవత్సరం అవుతుందని, కులం ఏర్పాటు అనంతరం జరిగిన మొట్ట మొదటి ఎన్నికలలో జిల్లా వ్యాప్తంగా గెలిచిన మన్నె కులానికి చెందిన సర్పంచ్, వార్డ్ సభ్యులను సన్మానించామని తెలిపారు. మన్నె కుల సర్టిఫికేట్ పై పోటీ చేసి గెలిచిన వారిని సన్మానించడం హర్షణీయం అని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మన్నె కులం తరఫున 19 మంది సభ్యులు గెలిచారని తెలిపారు. ఎస్టీలలో మన్నె కులం కూడా ఉందన్న విషయమై అవగాహన కల్పించడానికి జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 38 గ్రామాలలో మన్నె కులస్తులు ఉన్నారని, ప్రజల చేత విజయాన్ని అందుకుని గ్రామ అభివృద్ధిలో వారు పాల్గొనడం సంతోషకరమని పేర్కొన్నారు. ప్రజలు మన్నె




కులస్తుల పై నమ్మకం ఉంచి గెలిపించారని, వారి నమ్మకానికి అనుగుణం గానే సుపరిపాలన అందించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష గౌండా స్వామి మాట్లాడుతూ మన్నె కులస్తుల తో పాటు సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మన్నె కులస్తుల జైత్రయాత్ర విజయవంతంగా కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివోళ్ల సాయి బాబ, కార్యదర్శి సూరారం యాదగిరి, ఉపాధ్యక్షుడు శంకర్, సలహాదారు రాజనాల, పాపయ్య, మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టు సురేష్, ఉపాధ్యక్షుడు రాయిని భాను ప్రసాద్, నార్సింగి మండల అధ్యక్షుడు శివోళ్ల చంద్రం, గ్రామ అధ్యక్షుడు జంగర్ల గోవర్దన్, రాయిని మహేందర్, వెంకటే, రాజేష్, ఉప సర్పంచ్ విజయ్ కుమార్, వార్డు సభ్యులు అరుణ్ యాదవ్, నవీన్, శ్రీనివాస్, మానస, శేరిపల్లి గ్రామ మన్నె కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలి

- డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్
- నస్కల్ పంచాయతీ పాలకవర్గానికి సన్మానించిన మాల కులస్తులు



**నిజాంపేట, డిసెంబరు 28(సిరి న్యూస్):** ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉండి సమానత్వంతో గ్రామ అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లాలని డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచు నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్ తోపాటు పాలకవర్గానికి ఆదివారం మాల కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాలకవర్గం కలిసికట్టుగా ఉండి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, గ్రామంలోని ప్రతి వార్డుల్లో సమస్యలను సమిష్టిగా పరిష్కరించాలని, తెలిపారు. అనంతరం గెలుపొందిన పాలకవర్గానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్ఞాపికను అందిస్తూ ఆయన ఆశయ సాధన కోసం సమానత్వ మార్గంలో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం అధ్యక్షులు మన్నె రవి, పెద్ద సాయిలు, రాజ్యం, రాజు, నర్సింలు, ప్రభాకర్, శ్రీనివాస్, మైసయ్య, బాల నరసయ్య, నాగయ్య, ప్రశాంత్, నాగరాజు, నరేష్, కులస్తులు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు మార్చొద్దు

**పెద్ద శంకరంపేట డిసెంబర్ 28 (సిరి న్యూస్):** పెద్దశంకరంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్, సీనియర్ నాయకులు నారాగౌడ్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2005 సెప్టెంబర్ 05 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనంతపూర్ జిల్లా బండపల్లి గ్రామంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ, స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభించి దేశంలో పేద ప్రజలు పట్టణాలకు వలసలు అరికట్టడానికి మహా గొప్ప పథకం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఈ పథకం ద్వారా లక్షలాది పేద ప్రజలకు ఉపాధి కల్పించబడింది. కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ మహాత్మా గాంధీ పేరు తొలగించి జాతికి అవమానం చేసే విధంగా ఉందని తెలిపారు అందుకు నిరసనగా వెంటనే మాత్మ గాంధీ పేరు కొనసాగించాలని కాంగ్రెస్ మండల పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షులు రాయిని మధు సూదన్.. దానం పల్లి నారా గౌడ్.. ఆసురి మురళి పంతులు.. గంగారెడ్డి. పెరుమల్లు. కుంట రాములు. సుభాష్ గౌడ్.. రాజన్ గౌడ్. సుభాష్. రాజు. తదితరులు. కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



# పంచాయతీ ఎన్నికల్లో గెలుపు అందించిన ప్రజలకు కృతజ్ఞతలు



- ఉప సర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి
- ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**నార్సింగి, డిసెంబర్ 28 (సిరి న్యూస్) :** అఖిల భారతీయ కాంగ్రెస్ కమిటీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని నార్సింగి ఉప సర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్బిఐ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఝండా ను ఎగురవేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మెదక్ ఇంచార్జి మైనంపల్లి హనుమంత్ రావు ఆదేశానుసారం, మండలంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, పార్టీ నాయకుల సమక్షంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఆంగ్లేయుల నుంచి దేశానికి స్వాతంత్రం, తెలంగాణ ప్రజల అభీష్టం మేరకు ప్రత్యేక రాష్ట్రం, ఇప్పుడు ప్రజా పాలన చేస్తూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకుని, ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల లో మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కు చెందిన 70 - 80 శాతం, మండలంలో 9 గ్రామ పంచాయతీ లలో 5 సర్పంచులకు గెలుపునందించి ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, సొసైటీల ఎన్నికలలో వంద శాతం గెలుపును అందించాలని, ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు ప్రజలు బహుమానంగా అందివ్వాలని, అందుకు ప్రతీ కార్యకర్త, నాయకుడు ఇంటి ఇంటికీ వెళ్లి పథకాలను వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంఖాపూర్ సర్పంచ్ పార్శా సంతోష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, మండల మత్స్యశాఖ అధ్యక్షుడు సుధాకర్, పార్టీ నాయకులు రాజేశ్వర్ గౌడ్, చాంద్ పాషా, చందూ యాదవ్, రుక్మోద్దీన్, జహీర్, రాజేష్, వార్డు సభ్యులు ఆటో జానీ, బాచి స్వామి, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్, చిన్న కృష్ణ గౌడ్, శ్రీరామ్ భరత్, ఇండ్ల వెంకటేశం, మోతి లాల్, తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ లో స్వచ్ఛభారత్



**తూప్రాన్ డిసెంబర్ 28 సిరి న్యూస్ :** తూప్రాన్ మండలంలోని మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 380 వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఏడవ ఎనిమిదవ వార్డులలోని ఎస్సీ కాలనీలో చేపట్టడం జరిగింది చెత్తాచెదారంతోపాటు ప్లాస్టిక్ ను ఏరువేసి సీసీ రోడ్లప పై చెత్త చెదారాన్ని తొలగించారు గ్రామాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్ అన్నారు కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లెపాటి స్వామి వార్డు సభ్యులు మేకిన్ యువత పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

# ముక్కోటి వైకుంఠ ఏకాదశికి ఆలయాలు ముస్తాబు





**తూప్రాన్ డిసెంబర్ 28 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని శ్రీ కూర్మ నరసింహ స్వామి దేవాలయం లో ఉత్తర ద్వారా దర్శనానికి ముస్తమవుతున్న దేవాలయం కొన్ని వేల సంవత్సరాల క్రితం నిర్మించిన అతి పురాతనమైన మహిమ గల నరసింహ స్వామి దేవాలయం కోరిన కోరికలు తీర్చే నారసింహునిగా కొలువుదీరిన స్వామివారిని దర్శించి తమ మొక్కలను కోరికలను తీర్చుకోవాలని భక్తులు ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశి రోజు మరియు నరసింహ జయంతి మరియు కల్యాణోత్సవంలో భారీగా భక్తులు పాల్గొంటున్నారు స్వయంభు దేవాలయముగా పేరుపొందిన కూర్మ కప్పెర నరసింహ స్వామికి స్వయంభోగా వెలిసి తూప్రాన్ రామాలయం సమీపంలో పెద్ద బండరాయిపై వెలిసి చుట్టూరా హనుమంతుడు గరుత్మంతుడు జాంబవంతుడు అనేక దేవాలయాలతో విరాజిల్లుతూ భక్తుల కోరికలు తీరుస్తూ అతి పురాతన దేవాలయాల్లో ఒకటిగా పురోహితులు తెలిపారు. మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం దర్శనం కోసం స్వామివారికి ఉదయం నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారులు తెలిపారు



# కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ నల్ల పోచమ్మ తల్లి

- నల్ల పోచమ్మ ను దర్శించుకున్న భక్తులు
- ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకుని
- బోనమెత్తిన మహిళలు విందు వినోదాలతో బంధువులు
- శివసత్తుల పూనకాలు పోచమ్మ తల్లికి జే అంటూ మారుమ్రోగిన ఆలయం

**కౌడిపల్లి డిసెంబర్ 28 ( సిరి న్యూస్ )** మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు . ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు , ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు, మాజీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ,జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.



# ఉపాధి హామీకి ఉరేసిన కేంద్ర సర్కార్

- గ్రామీణుల పొట్టకొట్టేందుకు బీజేపీ యత్నం
- మహాత్మాగాంధీ పేరుతోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి
- లేదంటే ప్రజా ప్రతిఘటన తప్పదు
- నీలం మధు ముదిరాజ్
- ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం
- టీపీసీసీ పిలుపు మేరకు గాంధీ విగ్రహం వద్ద ఆ మహాత్ముని జెండా ఎగురవేసి నిరసన

**పటాన్ చెరు, డిసెంబర్ 28 (సిరి న్యూస్) :** మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరు గారిస్తూ గ్రామీణ పేదల ఉపాధికి కేంద్ర సర్కార్ ఉరి వేసే ప్రయత్నం చేస్తుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ ఆరోపించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే ప్రయత్నాలకు నిరసనగా టీపీసీసీ పిలుపు మేరకు ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గాంధీ విగ్రహం వద్ద మహాత్ముని జెండా ఎగురవేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేద ప్రజలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో 2005 లో కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి ప్రధాని డా.మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని మహాత్మా గాంధీ పేరుతో ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు సమకూర్చడం ద్వారా లక్షలాది పేద కుటుంబాలకు ఉపాధి లభించిందని, ఎంతోమంది ఆకలి చావుల నుంచి రక్షించబడడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు సైతం అభివృద్ధి చెందాయన్నారు. అయితే పేద ప్రజల ఉపాధిని ఓర్వలేని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని బలహీన పరిచి, కొత్త పేరుతో ప్రవేశపెట్టడం ద్వారా పేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి 90 శాతం నిధులు ఇస్తుండగా, కొత్త చట్టంతో 60 శాతం నిధులు మాత్రమే కేంద్రం ఇస్తుందని 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని అనడం ఉపాధి హామీ పథకానికి సమాధి కట్టడమేనన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ వైఖరితో రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైందని ఇప్పుడు ఈ భారం కూడా తోడవడంతో చాలా రాష్ట్రాలు ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్ముడు పేరుతో కాంగ్రెస్ పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ప్రయత్నం చేస్తే ఓర్వలేని బీజేపీ పేద ప్రజలను మళ్లీ ఆకలి చావులకు బలిచేసే విధంగా ప్రవర్తిస్తుందని విమర్శించారు. అదే విధంగా మహాత్ముడి పేరుతో సాగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వ అన్యాయాన్ని ప్రజ క్షేత్రంలో ఎండగడతామన్నారు. నిన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తీర్మానించినట్టు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొన సాగించని పక్షంలో జనవరి 5 వ తేదీ నుండి కాంగ్రెస్ పార్టీ పక్షాన దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నారాయణ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, అజ్జు, ముత్తంగి అశోక్,గోపాల్, గౌరీ శంకర్, అనిల్ కుమార్, కరణ్, సుంకరి యాదయ్య, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







# చౌటకుర్ గ్రామ అభివృద్ధే లక్ష్యం

**చౌటకూర్ డిసెంబర్ 28( సిరి న్యూస్) :** అందోల్ నియోజకవర్గం లో చౌటకుర్ గ్రామ సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి గ్రామంలో గెలిచిన రెండు రోజుల నుంచే గ్రామ అభివృద్ధి నిర్వహించాడు. మంచినీటి సమస్య కోసం 4 బోర్లను వేయించడం జరిగింది. గ్రామంలో ఉన్న గ్రామపంచాయతీ నిధులతో డ్రైనేజీ మురికి కాలువలను 30 మంది లేబర్లను పెట్టి ఊరు శుభ్రత కోసం రోజు పనిచేయడం మొదలుపెట్టాడు . అంతే కాకుండా ఈరోజు గ్రామంలో పలానా దగ్గర సమస్య ఉంది అని ఆయనకు తెలిసిన మరుక్షణమే సమస్య ఉన్న దగ్గరికి ఆయనే నేరుగా వెళ్లి సమస్యకు వెంటనే పరిష్కారాన్ని చూపే మార్గం తన వెనకాల ఉన్న కార్యకర్తలకు చెప్పి చేయించడం లేకుంటే స్వయానా ఆయనే వెళ్లి సమస్యల్ని పరిష్కరిస్తున్నాడు. తన సొంత నిధులతోని కొన్ని లక్షల రూపాయలతో ఇప్పటికే గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాడు. దానిలో భాగంగానే గ్రామంలో స్ట్రీట్ లైట్ , సోలార్ తో కూడుకున్న అతి పెద్ద పోల్స్ ను ఒక పోల్ లక్ష రూపాయల ఖర్చుతో 9 పోల్స్ ను తొమ్మిది లక్షలు పెట్టి ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లవేళలా అండగా ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకుపోతూ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దమ్మి నాగరాణి కృష్ణ మండల ఉపాధ్యక్షులు రామా గౌడ్, విలేజ్ ప్రెసిడెంట్ పార్కల రమేష్, సీనియర్ నాయకులు పార్కల ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మల్లికార్జున్ గౌడ్, మాజీ సర్పంచ్ కొలుకూరి మొగులయ్య, విలేజ్ కారోబార్ పల్లె కుమార్ గౌడ్, గ్రామ వార్డ్ మెంబర్స్ 1,ఎండి షరీఫ్ 3,పి సంతోష 4,డి జైపాల్ రెడ్డి 5, కే వరలక్ష్మి 6,వి గంగారం 7, బి లక్ష్మి 8, బి బాలు 9, రాధా 10, వి అభిలాష్, 11 ,డి అశోక్ 12, బి సురేఖ, తదితరులు పాల్గొన్నారు.

# జనార్దన్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

- పీజేఆర్‌కు ఘన నివాళులు
- జిన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు



**గుమ్మడిదల, డిసెంబర్ 28 (సిరి న్యూస్) :** జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని కొడకంచి గ్రామంలో జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు, మాజీ సీఎల్పీ నాయకులు స్వర్గీయ పి. జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనార్దన్ రెడ్డి కార్మిక శాఖ మంత్రిగా చేసిన సేవలు గుర్తు చేశారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల పక్షాన కార్మిక శాఖ మంత్రిగా ట్రేడ్ యూనియన్ నాయకుడిగా అండగా నిలబడి ప్రజలకు, కార్మికులకు న్యాయం చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పిజేఆర్ కు తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీలో చిరగని ముద్ర వేశారని గుర్తు చేశారు. అనేకమంది నాయకులను లీడర్ గా గుర్తింపు తీసుకొచ్చిన మహనీయుడు పి. జనార్దన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాజీ ఎంపీటీసీ జనాభాయి మాజీ సర్పంచులు ఉపసర్పంచులు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు కేంద్రం కక్ష సాధింపు



- కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జిన్నారంలో అర్ధనగ్న ప్రదర్శన

**గుమ్మడిదల, డిసెంబర్ 28 (సిరి న్యూస్)** :మున్సిపాలిటీ కేంద్రమైన జిన్నారంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కక్షపూరితంగా పేరు మార్పుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్ధనగ్న ప్రదర్శన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకున్న సందర్భంలో కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా మాత్మ గాంధీ పేరుని తొలగించడం సిగ్గుచేటని అన్నారు. తన జీవితాన్ని దేశానికి అంకితం చేసి స్వాతంత్ర పోరాటం భారత దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయునీ కించపరిచే విధంగా చర్యలు తీసుకోవడం బాధాకరమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అటల్ బిహారీ వాజ్ పేయ్ తీసుకొచ్చిన కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ఎక్కడ కూడా పేరు తొలగించలేదని అలాంటి మహనీయుల సంకల్పంతో ప్రభుత్వపరమైన కార్యక్రమాలకు పేరు తొలగించడం సిగ్గుచేటని అన్నారు. ఇలాంటి చర్యలు పాల్పడితే యావత్ దేశంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. జాతీయ ఉపాధి హామీ పథకంపై మహాత్ముని పేరు ఉండాలని డిమాండ్ చేశారు. దేశాభివృద్ధిలో పాలుపంచుకునే విధంగా దేశ ఆర్థిక సంస్కరణలను పెంపొందించి ప్రజలకు మేలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గంగు రమేష్ మాజీ ఎంపీటీసీ జనాభాయి మాజీ సర్పంచ్ అశోక్ మాజీ ఎంపిటిసి పుట్టి భాస్కర్ ఉప సర్పంచ్ రవి శంకరయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాశమ్మ వారి ప్రథమ వార్షికోత్సవం

- ముఖ్యతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీ బీబీపాటిల్



**సదాశివపేట. డిసెంబర్ 28. (సిరి న్యూస్)** :సదాశివపేట పట్టణంలోని ప్రభు మందిర్ ఆలయం ప్రక్కన వెలసిఉన్న శ్రీ కాశమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవము ఆదివారము రోజున స్థానిక 11 వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ వోదెల రాజేశ్వరి మాణిక్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ సందర్భంగా కాశమ్మ తల్లికి మహిళలందరూ కలిసి కళాశాల ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి, తదుపరి అమ్మవారికి అభిషేకము మరియు రకరకాల పూలతో ప్రత్యేక అలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులందరూ కలిసి అమ్మవారికి బోనాల కార్యక్రమాన్ని పురవీదుల గుండా డప్పు చప్పుళ్లతో, మేళతాళలతో ఊరేగింపు చేసి కాశమ్మ తల్లికి సమర్పించారు. తదుపరి భక్తులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య తిథులుగా రాష్ట మాజీ ఎంపీ బిబిపాటిల్ విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట బి. జె పి. నాయకులు దేశ్ పాండే, తాజా మాజీ చైర్మన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ పట్టణ బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్, సుధాకర్, మోహన్ రెడ్డి, పురాన్ సింగ్, కల్పగూరి విజయ్, బల్లెం లక్ష్మయ్య, చిదానందం, ఎం. విజయ్ యాదవ్ ప్రవీణ్, పవన్ గౌడ్, విట్టల్, అంజి, మహిళలు ధనమ్మ, భారతమ్మ, రాజేశ్వరి, ఉష, మంజీర, అనురాధ, స్వరూప, పవిత్ర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీకి ఉరేసిన కేంద్ర సర్కార్

- గ్రామీణుల పొట్టగొట్టేందుకు బీజేపీ యత్నం
- మహాత్మ గాంధీ పేరుతోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి
- లేదంటే ప్రజా ప్రతిఘటన తప్పదు
- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాకూర్ వెంకటేశం




**అందోల్ డిసెంబర్ 28 (సిరిన్యూస్)** : అందోల్ నియోజకవర్గం అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరు గారిస్తూ గ్రామీణ పేదల ఉపాధికి కేంద్ర సర్కార్ ఉరివేసే ప్రయత్నం చేస్తుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాకూరి వెంకటేశం ఆరోపించారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే ప్రయత్నాలకు నిరసనగా జోగిపేటలో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నుండి మహాత్మ గాంధీ పార్కు వరకు ర్యాలీగా బయలుదేరి గాంధీ విగ్రహానికి పూలదండ వేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పేద ప్రజలకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో 2005లో కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి ప్రధాని డా.మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని మహాత్మాగాంధీ పేరుతో ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 90శాతం, రాష్ట ప్రభుత్వాలు 10 శాతం నిధులు సమకూర్చడం ద్వారా లక్షలాది పేద కుటుంబాలకు ఉపాధి లభించిందని ఎంతోమంది ఆకలి చావుల నుండి రక్షించబడడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు సైతం అభివృద్ధి చెందుతుందన్నారు. అయితే పేద ప్రజల ఉపాధిని ఓరువలేక బిజెపి ప్రభుత్వం ఈ పథకాన్ని బలహీనపరిచి కొత్త పేరుతో ప్రవేశపెట్టడం ద్వారా వేద ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. పథకానికి 90 శాతం నిధులు ఇస్తుండగా , కొత్త చట్టంతో 60శాతం నిధులు మాత్రమే కేంద్రం ఇస్తుందని 40శాతం రాష్ట ప్రభుత్వాలు భరించాలని అనడం ఉపాధి హామీ పథకానికి సమాధి కట్టడమే అన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ వైఖరితో రాష్టాల ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైందని ఇప్పుడు ఈ భారం కూడా తొడవడంతో చాలా రాష్టాలు ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్ముడు పేరుతో కాంగ్రెస్ పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ప్రయత్నం చేస్తే ఓర్వలేని బిజెపి పేదో ప్రజలను మళ్లీ ఆకలి చావులకు బలి చేసే విధంగా ప్రవర్తిస్తుందని విమర్శించారు. అంతేకాకుండా మహాత్ముడి పేరుతో సాగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వ అన్యాయాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివరాజ్, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ డాకురి శంకరయ్య, మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల రేఖా ప్రవీణ్, మాజీ చైర్మన్ మల్లయ్య, మాజీ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ శేరీ జగన్మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నాని, మాజీ కౌన్సిలర్



# చిత్తశుద్ధితో గ్రామాల అభివృద్ధి కోసం కృషిచేయాలి

- ముదిరాజ్ ప్రజా ప్రతినిధుల సన్మాన సభ లో దుద్యాల మహారాజ్




**పెద్ద శంకరం పేట, డిసెంబర్,28, (సిరి న్యూస్)** :గ్రామాల అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన సర్పంచులు కృషి చేయాలని వట్పల్లి మండలం దుద్యాల మహారాజ్ అన్నారు. ఆదివారం నాడు స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణ లో మొన్నటి సర్పంచి ఎన్నికల్లో గెలిచిన ముదిరాజ్ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యుల కు మండల ముదిరాజ్ సమన్వయ కమిటీ తరపున జరిగిన సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదవి కాలంలో చేసిన ప్రజోపయోగ పనులే చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. మరిజ సారి ఏకగ్రీవంగా గెలిచే విధంగా ప్రజలతో మమేకం కావాలన్నారు. ఈ కార్య క్రమంలో ఇంకా ముదిరాజ్ మహా సభ రాష్ట ఉపాధ్యక్షులు బి నారాయణ ముదిరాజ్, సంగారెడ్డి జిల్లా తెర్పోల్ సర్పంచ్ బండి సతీష్ముదిరాజ్ మండల కమిటీ బాధ్యులు తెంకటి సాయిలు స్వామి, పున్నయ్య ముదిరాజ్, గాండ్ల సాయిలు ముదిరాజ్, జోడు రవీందర్ ముదిరాజ్, గాజు వెంకటేశం ముదిరాజ్ నిజిన రమేష్ ముదిరాజ్, శంకరయ్య ముదిరాజ్. కాయిత సాయిలు ముదిరాజ్, కి వి రవీందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ శాస్త్రి సహకారంతో స్వెటర్ల పంపిణీ



- రాజన్న మాజీ బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ రవిశంకర్, రవీందర్ రెడ్డి

**అందోల్ డిసెంబర్ 28 (సిరిన్యూస్) :** అందోల్ మండలంలోని ఆల్మైపేట గ్రామంలో శ్రీరామ శాస్త్రి సహకారంతో వృద్ధులకు చలి తీవ్రత బాగా ఉన్నందున మాజీ బిఆర్ఎస్ సర్పంచ్ బుడ్డోల్ల రవిశంకర్ గత పది సంవత్సరాల నుంచి గ్రామస్తులకు స్వెటర్ ల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నప్పటికీ హైదరాబాద్ వాస్తవుడైన శ్రీ రామశాస్త్రి గ్రామంలో భూమి కొని వ్యవసాయం కొనసాగిస్తూ మేము కూడా గ్రామస్తులకు ఏదో రకంగా సహకారం అందించాలని దృఢ సంకల్పంతో స్వెటర్ ల పంచే కార్యక్రమానికి ఒక దాతగా ముందుకు రావడం జరిగింది. గ్రామ ప్రజలకు సేవా కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగాలని మా వంతు కృషి మీకు ఉంటుందని రాజన్న ,రవిశంకర్, మాట్లాడుతూ గ్రామంలో భూమి కొనడమే కాదు మీరు చేసే సేవా కార్యక్రమానికి గ్రామ ప్రజలు రుణపడి ఉంటారు మీరు ఇంకెన్నో కార్యక్రమాలు ఇలాగే చేయాలని స్వెటర్ ల పంచే కార్యక్రమానికి దాతగా వచ్చిన మీరు నీకు ప్రత్యేకంగా గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తూ సేవ దృక్పథంతో పాల్పంచుకున్నందుకు మీకు ఎంతో గౌరవంగా ఉందని ఈ కార్యక్రమాలకు ఇంకెన్నో చేయాలని మీకు మా సహకారం ఎల్లవేళలా ఉంటుందని శ్రీరామ శాస్త్రి ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, దండు బీరప్ప, రాయినిసత్యనారాయణ, రాయిని అడివయ్యా, ఉపేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్యామ గౌడ్, రవీందర్ గౌడ్, బేగరీ జాన్, పొట్టి పల్లి చంద్రయ్య, మైసగోల్లా రమేష్, శంకర్ గౌడ్, చాకలి మల్లేశం, సత్యనారాయణ గౌడ్, రాయిని సంతోష్, ఎండి ఇమ్రాన్, ఎండి గౌస్, ఎండి బాబా ,మురళి గౌడ్, రమేష్ ,పి దేవయ్య, సంతోష్ రెడ్డి, కుమ్మరి సాయి, బెగరీ కిరణ్, అంజి, రాజన్న యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అందోల్ ఎక్సైజ్ సీఐ సాగర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి

- సంగారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య

**అందోల్ డిసెంబర్ 28 (సిరిన్యూస్)** :<అందోల్ నియోజకవర్గంలో గ్రామాలలో బెల్ట్ షాపులు, మూడు పువ్వులు, ఆరు కాయలుగా నడిపిస్తున్న వ్యాపారం. అదే శాఖకు చెందిన ఒక ఉన్నత అధికారి బెల్ట్ షాపులని ప్రోత్సహిస్తూ మాట్లాడటం విడ్డూరంగా ఉంది. దీన్నిబట్టి ఆయనకు వైన్ షాపుల నుండి నేలని వస్తున్న మామూలే కారణం, గ్రామాలలో తాగుడు వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. అనేక మంది పిల్లల తల్లిదండ్రులు మద్యానికి బానిసలు అవుతున్నారు. ఎక్సైజ్ శాఖను ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేసి నడిపిస్తున్నది. బెల్ట్ షాపులను అరికట్టడానికి ప్రోత్సహించడానికి కాదని ఇమ్మయ్య అన్నారు. అదే ఉన్నత అధికారి తక్షణమే గ్రామాలలో నడుస్తున్న బెల్ట్ షాపులపై చర్యలు తీసుకొని సవరించాలని మా ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, కుటుంబాల ప్రాణాలు కాపాడాలని ఆయన కోరారు. ఈసందర్భంగాఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి పల్లెకిష్టయ్య మాట్లాడుతూ సిఐ గారి మాటల్లో ప్రభుత్వంపై చాలా ప్రేమ కనబడుతుంది. గ్రామాలలో ఈత కళ్ళు ,తాటికల్లు, కనుమరుగుతున్న పట్టించుకోని ఈ అధికారి గ్రామాలలో మత్తు విషపూరిత పదార్థాలను వాడి తయారు చేసిన కల్లును ప్రజలకు తాపీ అనారోగ్యాలకు గురి చేస్తున్న బడా వ్యాపారుల తొత్తుగా పని చేయడం మానుకోవాలని ప్రజలకు మంచి చేసే ఆలోచనలను ప్రారంభించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పొట్టిగళ్ళమోహన్, తదితరులు పాల్గొన్నారు..

# మద్దికుంటలో మన్ కీ బాత్ కార్యక్రమం

**సదాశివపేట. డిసెంబర్ 28 (సిరి న్యూస్)** : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పిలుపు మేరకు, కిసాన్ మోర్చా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం సదాశివపేట మండలం మద్దికుంట గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ హాజరైనారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిబి పాటిల్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ రైతుల కోసం ఉపాధి హామీ పథకాన్ని 125 రోజులకు పొడిగించడం వలన రైతు కూలీలకు ఎక్కువ రోజులు పని కల్పించి వారికి ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించారన్నారు. అలాగే పనిచేసిన వారం రోజుల్లోనే వారి ఖాతాల్లోకి డబ్బు అందే విధంగా రూపకల్పన చేశారని చెప్పారు. భారత ప్రభుత్వం అన్ని విధాలుగా రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని, భవిష్యత్తులో రైతులకు ఇంకా ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు దేశ్పాండే ,కిసాన్ మోర్చా అధ్యక్షులు రాజేందర్ రెడ్డి , ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్, విష్ణువర్ధన్ రెడ్డి, ప్రతాపరెడ్డి, పోచారం రాములు, మండల నాయకులు జిల్లా మండల నాయకులు



భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో సర్పంచ్‌లకు అభినందన సభ

- గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివరాజ్



**అందోల్ డిసెంబర్ 28 (సిరిన్యూస్) :** అందోల్ మండలంలోని కాంగ్రెస్ బలపరిచి గెలిచిన సర్పంచ్లకు ఆదివారం జోగిపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివరాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధికై తోడ్పడి, గ్రామాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి సమస్య తెలుసుకొని ఆ సమస్య తీర్చే బాధ్యత మీపై ఉంటుందని ఆయన తెలియజేశాడు. గెలుపొందిన సర్పంచులకు స్వీట్ తినిపించి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్స్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకంకు మహాత్మాగాంధీ పేరు కొనసాగించాలి



**పుల్కల్ డిసెంబర్ 28 (సిరి న్యూస్) :** ఆదివారం నాడు పుల్కల్ మండలంలో ఉపాధి పథకం పెరు మార్పు గురించి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీఎత్తున పుల్కల్ లో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమము చేపట్టారు.. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గారెడ్డి మాట్లాడుతూ దేశములో యూపీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం ను ఉద్దేశపూర్వకంగానే కుట్రపూరితంగా బీజేపీ ప్రభుత్వం మహాత్మాగాంధీ పేరు తొలగించి మహాత్ముణ్ణి అవమానపరిచారు అన్నారు. ఈ పథకాన్ని శాశ్వతముగా తీసివేసి గ్రామీణ కూలీల పొట్టకొట్టాలి అని చూస్తున్నారు అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మనసు మార్చుకొని గ్రామీణ కూలీల కోసం పథకాన్ని యధావిధిగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంగా కొనసాగించాలి అని డిమాండు చేశారు.. ఈ కార్యక్రమములో పుల్కల్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్ , మండల నాయకులు రామచంద్రారెడ్డి , లక్ష్మారెడ్డి, గోవర్ధన్, శ్రీనివాస్, ప్రభుదేవా, గణపతి, సుధాకర్, సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నీరు కార్చేందుకు కేంద్రం కుట్ర

- ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ నిరసన
- జెండా ఆవిష్కరణ

**గుమ్మడిదల, డిసెంబర్ 28 (సిరి న్యూస్) :** గాంధీజీ పేరును ఉపాధి హామీ చట్టం నుండి తొలగించడం పేదల హక్కులపై దాడిగా ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని గుమ్మడిదల మండల కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేసింది. ఆదివారం జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి జాతీయ జెండా ఎగురవేసి నిరసన కార్యక్రమాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నీరుగారిచేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ చెరువు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ తులసీదాస్, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు మద్ది వీరారెడ్డి, సురభి నాగేందర్ గౌడ్ మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్, కుమార్ గౌడ్, కానుకుంట సర్పంచ్ పెంట రెడ్డి, ఆకుల ఆంజనేయులు, రామ్ రెడ్డి బాయ్ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, మంబాపూర్ సర్పంచ్ భాస్కర్, ఇప్ప లక్ష్మీనరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తా

- కల్వకుంట కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక,
- అధ్యక్షుడిగా బొజ్జ భాస్కర్ గౌడ్





**నిజాంపేట, డిసెంబరు 28(సిరి న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి, గెలుపుకు కృషి చేస్తానని గ్రామ అధ్యక్షుడు బొజ్జ భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీని ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ పార్టీ నాయకులు రంగ రాజకిషన్, రవీందర్ రెడ్డి, చింతల స్వామిలు ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బొజ్జ భాస్కర్ గౌడ్, ఉపాధ్యక్షునిగా రంగ శేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఎన్నె మహేష్, కోశాధికారిగా బాస మహేష్, సహాయ కార్యదర్శిగా పొట్టేల ప్రశాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని, ముఖ్యంగా ప్రతి కార్యకర్తకు కంటికి రెప్పలా కాపాడుకుంటానని గ్రామ కమిటీలో హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు రాజేష్, రంగా కృష్ణ పవన్ కళ్యాణ్, కాంగ్రెస్ నాయకులు ఎండి బషీర్, మద్దెల భాను, గుర్రం శ్రీశైలం ఎండి సలీం చాకలి సిద్దయ్య వడ్ల శ్రావణ్ బ్యాగరి మల్లేశం జరిగే సత్యానారాయణ రంగస్వామి, కుమ్మరి రమేష్ తదితరులు ఉన్నారు.

# జనవరి 4న జాతీయ కరాటే టోర్నమెంట్



**మనోహరాబాద్, సిరి న్యూస్:** మండల కేంద్రమైన మనోహరాబాద్ లో జనవరి 4న జాతీయ స్థాయి కరాటే టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నట్లు సన్ షైన్ షోటో ఖాన్ కరాటే క్లబ్ చైర్మన్, కాళ్లకల్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు లబ్ధిపీర్ల శ్రీనివాస్ గౌడ్, కరాటే క్లబ్ ఫౌండర్, గ్రాండ్ మాస్టర్ కరాటే మల్లేష్ ముదిరాజ్ లు తెలిపారు. ఈ టోర్నమెంట్ కు సంబంధించిన ఆహ్వాన పత్రాలను ఆదివారం కాళ్లకల్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కరాటే శిక్షణ పొందే విద్యార్థులకు తాను అన్ని విధాల అండగా ఉండి సహాయ, సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. ఆత్మ రక్షణ, దేహదారుఢ్యం, సంపూర్ణ ఆరోగ్యం కోసం కరాటే నేర్చుకోవడానికి విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ను అందిస్తున్న గ్రాండ్ మాస్టర్ లకు ఆయన అభినందించారు. జిల్లా, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులు ఎదగాలని అందుకోసం తన వంతు పూర్తి సహాయ, సహకారాలు అందించి కాళ్లకల్ గ్రామం పేరును నిలబెడతామన్నారు. కరాటే పోటీలకు, ఇలాంటి టోర్నమెంట్ లకు తాను అండగా ఉండి అన్ని విధాల సహాయ, సహకారాలను అందిస్తామన్నారు. క్లబ్ ఫౌండర్, గ్రాండ్ మాస్టర్ కరాటే మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని విధాలా తోడ్పాటునిస్తూ కరాటే శిక్షణను అభివృద్ధి చేస్తున్న శ్రీనివాస్ గౌడ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్లు నర్సింగరావు, రాజు ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, మహేష్, అభిలాష్, రాజు , శ్రావణ్, బాబి, యశ్విత తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# మురికి కాలువల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు

**శివ్వంపేట, డిసెంబర్ 28 (సిరి న్యూస్):** శివ్వంపేట మండల కేంద్రంలో గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దే దిశగా సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేష్ గ్రామ వార్డు సభ్యుల ఆధ్వర్యంలో మురికి కాలువల శుభ్రపరిచే పనులు విస్తృతంగా చేపట్టారు. గ్రామంలోని ప్రధాన వీధులు, నివాస ప్రాంతాల వెంట ఉన్న కాలువల్లో పేరుకు పోయిన చెత్త, మురుగు నీరు తొలగిస్తూ సమగ్ర పరిశుభ్రత కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఉందని తెలిపారు. కాలువల్లో మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు, ఈగలు పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. అందుకే ముందస్తుగా చర్యలు తీసుకుని కాలువలను శుభ్రపరచడంతో పాటు చెత్తను సక్రమంగా తరలిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, పాలకమండలి సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. కాలువలను శుభ్రం చేశారు. గ్రామంలో పరిశుభ్రత పనులు ఒక్కరోజుతోనే పరిమితం కాకుండా నిరంతరం కొనసాగిస్తామని పాలకమండలి సభ్యులు తెలిపారు. అలాగే గ్రామస్తులు కూడా చెత్తను రోడ్లపై, కాలువల్లో వేయకుండా సహకరించాలని సర్పంచ్ కోరారు. ప్రజలు-పంచాయతీ కలిసి పనిచేస్తేనే శివ్వంపేటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దగలమని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజారోగ్యమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# స్నేహితులంతా చేరి సర్పంచ్ ను సన్మానించి

- చిన్ననాటి నుండి సేవ గుణమే.. సర్పంచ్ పదవి
- చంద్రం కృష్ణ గౌడ్‌కు తోటి మిత్రుల ఘన సన్మానం
- మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్ష
- "పది "మిత్రుల ఆత్మీయ కలయిక



**కౌడిపల్లి డిసెంబర్ 28 ( సిరి న్యూస్ )** మండల కేంద్రం కౌడిపల్లిలో ఇటీవల జరిగిన సర్పంచుల ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్‌న తన చిన్ననాటి మిత్రులు ఘనంగా సన్మానించారు. పదవ తరగతి 1999-2000 బ్యాచ్‌కు చెందిన స్నేహితులంతా ఆదివారం కౌడిపల్లి ఎల్లమ్మ ఆలయం వద్ద కలిసి శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు మాట్లాడుతూ, చిన్న స్థాయి నుంచి రాజకీయ ప్రయాణం ప్రారంభించి, గత 20 సంవత్సరాలుగా అంచెలంచెలుగా ఎదుగుతూ మేజర్ గ్రామపంచాయతీ అయిన కౌడిపల్లిలో సర్పంచ్‌గా గెలుపొందడం అభినందనీయమని అన్నారు. ప్రజల విశ్వాసంతో ఈ స్థాయికి చేరుకోవడం గర్వకారణమని పేర్కొంటూ చంద్రం కృష్ణ గౌడ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే, గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి కౌడిపల్లిని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, పోచ గౌడ్, శరత్ కుమార్, కృష్ణ గౌడ్, మహేష్, శంకర్ గౌడ్, మహేందర్, రమేష్ గౌడ్, రామ్మోహన్, నిజాం, రమేష్, నాగరాజు, గణేష్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం
# నిర్వీర్యం చేసేందుకు కుట్ర

- సీనియర్ నాయకులు చంద్రారెడ్డి
- ఉపాధి హామీ పథకం పై బొల్లారంలో కాంగ్రెస్ నిరసన
- ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించిన కార్యకర్తలు

**గుమ్మడిదల, డిసెంబర్ 28 ( సిరి న్యూస్) :** గ్రామీణ కూలీలకు ఉపాధి పొందే విధంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా మహాత్మా గాంధీ పేరు తొలగించడం పై కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా బొల్లారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, పార్టీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు గాంధీ చిత్రపటాలతో ర్యాలీ నిర్వహించి పీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పేదలు, కూలీలకు ఉపాధి హామీ పథకం భరోసాగా ఉండేది అన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే గాంధీ పేరు మార్పుతో కుట్ర పన్నిందన్నారు. కేంద్రం వైఖరిని అడుగడుగున ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్లరు గోపాలమ్మ , చంద్రయ్య , నర్సింహారాజు, స్థానిక నాయకులు సంపత్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ రాజు, చంద్రారెడ్డి, రాజ్ గోపాల్, చక్రపాణి, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, నరేందర్, సత్యనారాయణ, ధర్మరావు, శేఖర్, రాజు, వెంకట్, శీను, లక్కన్, దిగంబర్, యువజన నాయకులు బషీర్, శంకర్, శీను, ఇమ్రాన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

